# ఆదిలాబాద్ వార్త



అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

బుధవారం 12, జులై 2023 8 పేజీలు


## ముత్నూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



*ఇంద్రవెల్లి,ప్రభాతవార్త:* ముత్నూర్ గ్రామాన్ని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం మండలంలోని ముత్నూర్‌లో ఆయన పర్యటించారు. జాతీయ స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్-2023 అవార్డుకు ముత్నూర్ ఎంపికైనందునలో గ్రామంలో మౌలిక వసతుల కల్పనపై పంచాయతీ కార్యాలయంలో అధికారులతో ఆయన

2 లో..

## ప్రతి విద్యార్థికి ప్రవేశం కల్పించేలా... చర్యలు



**-ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్ బాజ్ పాయ్**

*ఉట్నూర్, ప్రభాతవార్త:* గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్, జూనియర్ కళాశాలలో ప్రతి విద్యార్థికి ప్రవేశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.

2 లో..

## తెలంగాణ రైతులపై రేవంత్‌కు... కండ్లమంట



వివరాలు 2 లో..

- మొదటి నుంచి రైతులంటే కాంగ్రెస్‌కు చిన్నచూపు
- ఇవాళ రైతులకు కరెంటు ఎందుకన్న రేవంత్, రేపు రైతుబంధు, భీమా కూడా వద్దంటారు
- కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను రైతాంగం తిప్పికొట్టాలి



*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :* వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు సరఫరాపై టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రైతుల ఆర్థిక పురోభివృద్ధి నచ్చని రేవంత్ రెడ్డికి ఎంతకండ్ల మంట ఉందో అర్థమవుతుందన్నారు. సీఎం కేసీఆర్ రైతులకు కొండంత అండగా నిలిచి అన్ని విధాలుగా ఆదు కుంటుంటే, కాంగ్రెస్ పార్టీ మాత్రం రైతుల పొట్ట గొట్టేం దుకు చూ స్తుందని మండి పడ్డారు.

## సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు



జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

2లో...

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త* వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహూల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా॥జి.సి సుబ్బారాయుడుతో కలిసి జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో జిల్లా వైద్య-ఆరోగ్య వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

వివరాలు 7 లో..

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

2 లో..



కాలనీలో పర్యటిస్తున్న జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి దృశ్యాలు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :* నిర్మల్, భైంసా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. భైంసాలోని ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నిర్మల్ ఎంసిహెచ్‌లను కలెక్టర్ తనిఖీలు చేశారు. ముధోల్ మండలంలోని విటోలి తాండ, బాసర ఖిర్గుల్, ఓని, కౌటా, భైంసా, పట్టణ నర్సరీలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిసరాలను పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి మహిళలతో మాట్లాడుతూ వారంలో ఒకరోజు ఖచ్చితంగా మంచినీటి తొట్టెలను, పశువుల తొట్టెలను, నీటి నిల్వచేసే పాత్రలు శుభ్రం చేసుకుని ఎండకు ఆరబెట్టాలని దానివల్ల మనకు చెడు కలిగించే ఎటువంటి బ్యాక్టీరియా వైరస్‌లు, పరాన్న జీవులు ఉన్న చనిపోతాయని, ప్రతీ ఒక్కరూ మంగళవారం శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. వైద్య సిబ్బందికి ప్రజలు అందుబాటులో ఉంటూ సీజనల్ వ్యాధులు ప్రభలకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆశా వర్కర్లు ప్రతీ ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని కూలర్లు, టైర్లలో చుట్టుపక్కల నీరు నిలువ ఉండకుండా చూడాలని, వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ మొదలగు జ్వరాలకు కారణమైన దోమలు పెరిగి ఉన్నందున అవి వ్యాప్తిచెందకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

## గ్రామాల్లో పటిష్టంగా పారిశుధ్య నిర్వహణ



జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

7లో...

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త :* జిల్లాలోని గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ కొరకు అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమవేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశంతో కలిసి జిల్లా అధికారులు, హైదరాబాద్ నుండి వచ్చిన ఐటిసి అధికారులతో గ్రామ పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

# ప్రతి విద్యార్థికి ప్రవేశం కల్పించేలా చర్యలు

ఉట్నూర్, ప్రభాతవార్త:

గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్, జూనియర్ కళాశాలలో ప్రతి విద్యార్థికి ప్రవేశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉట్నూర్ మండలంలోని లాల్ టేకిడి ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో ప్రవేశాల కోసం నిర్వహించిన కౌన్సెలింగ్‌ను ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా పీఓ మాట్లాడుతూ ప్రతి గిరిజన విద్యార్థికి రెసిడెన్షియల్ కళాశాలలో ప్రవేశం కల్పించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇప్పటి వరకు 212 మందికి ప్రవేశాలు కల్పించినట్లు తెలిపారు. కళాశాల నుంచి మరో కళాశాలకు కోరుకున్న విద్యార్థులకు బదిలీలు కూడా చేయడం జరిగిందన్నారు. అనంతరం హస్నాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఓపి



నమోదు, రోగులకు అందుతున్న వైద్య చికిత్సలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి ప్రజలకు నాణ్యమైన వైద్య చికిత్సలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. హస్నాపూర్, నార్నూర్ మండలం జామడ ఆశ్రమ పాఠశాలలో స్టోర్ రూమ్, వంట గదులను సందర్శించి సరు కులను పరిశీలించారు. సంద ర్శించి విద్యార్థులకు పాఠాలు బోధిం చారు. నాణ్యమైన విద్యతో పాటు విద్యా ర్థులకు పరిశుభ్రమైన భోజ నాన్ని అందించాలని సూచించారు. ఈసందర్భంగా పీఓ మాట్లాడారు. ప్రతి పాఠశాలలో తరగతుల వారీగా పాఠ్య పుస్తకాలను త్వరితగతిన పంపిణీని పూర్తి చేసేలా చర్యలు తీసుకో వాల న్నారు. ఉపాధ్యా యులు తప్పని సరిగా టీచింగ్ డైరీలు, లెస్సన్ ప్లాన్ తయారు చేసుకోవాలని సూచిం చారు. ఈకార్యక్రమంలో డీడీ దిలీప్ కుమార్, ఆర్‌సీఓ గంగాధర్, ఏసీఓ జగన్,ఏటీడీఓ క్రాంతి, ఉపా ధ్యాయులు, వార్డెన్‌లు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతులపై రేవంత్ కండ్లమంట

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు సరఫరాపై టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రైతుల ఆర్థిక పురోభివృద్ధి నచ్చని రేవంత్ రెడ్డికి ఎంతకండ్ల మంట ఉందో అర్థమవుతుందన్నారు. సీఎం కేసీఆర్ రైతులకు కొండంత అండగా నిలిచి అన్నివిధాలుగా ఆదుకుంటుంటే, కాంగ్రెస్ పార్టీ మాత్రం రైతుల పొట్టగొట్టేందుకు చూస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్, టిడిపి పాలనలో కరెంటు లేక రైతులు అరిగోస పడ్డారని, స్వరాష్ట్రంలో పుష్కలంగా సాగునీరు, నాణ్యమైన నిరంతర కరెంటు సరఫరాతో ఆర్థికంగా ఎదుగుతున్న రైతులను మళ్లీ చీకట్లోకి నెట్టేసి, కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలను ప్రజలు తిప్పికొడతారని హెచ్చరించారు. మొదటి నుంచి కాంగ్రెస్‌కు రైతులంటే చిన్నచూపని, మొన్న ధరణి వద్దన్నారని, ఇప్పుడు వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ సరఫరా సరిపోతుందని చేసిన వ్యాఖ్యలు చేస్తుంటే కాంగ్రెస్ రైతు వ్యతిరేక పార్టీ అని అర్థ మవుతుందని వ్యాఖ్యా నించారు. ఇప్పుడు ధరణి వద్దని, వ్యవసాయానికి 3 గంటల కరఎంటు చాలు అన్న రేవంత్ రెడ్డి రేపు రైతుబంధు, రైతుభీమా కూడా వద్దంటారని ధ్వజమెత్తారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచెప్పి బంగాళాఖాతంలో కలపాలని తెలంగాణ రైతాంగానికి పిలుపునిచ్చారు.



**- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా రైతాంగం నిరసనలు చేపట్టాలి : మంత్రి ఇంద్రకరణ్‌రెడి**

కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ రైతు వ్యతిరేక ఆలోచనా విధానానికి వ్యతి రేకంగా ఇవాళ, రేపు రాష్ట్ర వ్యాప్తంగా నిరస నలు చేప ట్టాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతాంగం ప్రజలకు మంత్రి ఇంద్ర కరణ్‌రెడ్డి పిలుపు నిచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మల దహన కార్యక్రమాలను చేపట్టాలని కోరారు.

# సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా॥జి.సి సుబ్బారాయుడుతో కలిసి జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో జిల్లా వైద్య-ఆరోగ్య వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లలో కీటక జనిత వ్యాధుల నియంత్రణకు పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టాలని తెలిపారు. గత సంవత్సరం దోమల కారణంగా వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యూ మొదలగు కీటక జనిత వ్యాధులకు సంబంధించి 116 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. వర్షాకాలం కావడంతో మురుగునీరు, వరదనీరు నివాస పరిసర ప్రాంతాలలో నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని, పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిల్వ నీటి వల్ల దోమలు వృద్ధి చెంది వ్యాధులు వ్యాపిస్తాయని, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు యాంటీ లార్వా ఆపరేషన్ పకడ్బంధీగా అమలు చేయాలని, నిర్మాణ ప్రాంతాలు, రోడ్లపై గుంతలు, నివాస ప్రాంతాలలో నీటి నిల్వలను తొల గించాలని తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ప్రజలను భాగస్వా



మ్యం చేస్తూ ఫ్రైడే-డ్రై డే ఉదయం 10గం॥లకు 10 నిమిషాల కార్యక్రమాలను నిర్వహించాలని, పాఠశాలలు, కళాశాలల్లో పాశుద్ధ్యం పాటించేలా సంబంధిత అధికారులు దృష్టి సారించాలని, విద్యార్థులకు పరిశుభ్రతపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించాలని, విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులతో పాటు వారి చుట్టుప్రక్కల ప్రాంతాల వారికి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో పాటించవలసిన జాగ్రత్తలు, పరిశుభ్రత చర్యలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని కరపత్రాలను పంపిణి చేయాలని, స్వచ్ఛంద సంస్థల సభ్యులకు శిక్షణ ఇచ్చి వారి సేవలను వినయోగించుకోవాలని తెలిపారు. హైరిస్క్ ప్రాంతాలను గుర్తించి సంబంధిత మున్సిపల్, పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య నిరవ్హణపై ప్రత్యేక చర్యలు తీసు కోవాలని దోమలు వృద్ధి చెందకుండా స్ప్రేలు పిచికారి చేయాలని తెలిపారు. ఈ నెల 20న జాతీయ నులిపురుగుల నివారణ దిరోత్సవాన్ని పురస్క రించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆల్బెండజాల్ మాత్రలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ క్రమంలో సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, ఈ నెల 20, 27 తేదీలలో మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మిషన్ ఇంద్రదనస్సు కార్యక్రమంలో మిజిల్స్, రూబెల్లా వ్యాధుల వ్యాప్తి నివారణ చర్యలలో భాగంగా చిన్న పిల్లలు , గర్భిణిలకు వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇందు కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా స్థాయిలలో సిబ్బందికి శిక్షణ అందించడం జరుగుతుందని, ఈ వ్యాక్సినేషన్క కార్యక్రమం ఆగస్టు నెలలో 7 నుండి 12వ తేదీ వరకు సెప్టెంబర్ 11 నుండి 16వ తేదీ వరకు అక్టోబర్ నెలలో 9 నుండి 14వ తేదీ వరకు మూడు దశలలో నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమ నిర్వహణ కొరకు చిన్నపిల్లలు, గర్భిణుల పూర్తి వివరాలతో నివేదిక సిద్ధం చేసుకో వాలని తెలిపారు. బోదాకలు (ఫైలేరియా)వ్యాధి నివారణ కొరకు మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమం ద్వారా ఆల్బెండజాల్, డి.ఈ.సి., అవసరమైన మందులను పంపిణీ కేంద్రాల ద్వారా అందించడంతో పాటు ఇంటింటికి పంపిణీ చేయడం జరుగుతుందని బోదకాలు వ్యాప్తి నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్నూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలి

ఇంద్రవెల్లి,ప్రభాతవార్త:



**మొదటి పేజి తరువాయి :** ముత్నూర్ గ్రామాన్ని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం మండలంలోని ముత్నూర్‌లో ఆయన పర్యటించారు. జాతీయ స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్-2023 అవార్డుకు ముత్నూర్ ఎంపికైనందునలో గ్రామంలో మౌలిక వసతుల కల్పనపై పంచాయతీ కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్షించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడారు. ముత్నూర్ గ్రామన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలన్నారు. మురుగు నీటి కాలువలు, డ్రైనేజీలు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని సూచించారు. ప్రతి ఇంట్లో మరుగుదొడ్డు నిర్మించాలని, వాటిని వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కలెక్టర్ గ్రామంలో పర్యటించి అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, గ్రామ ముఖ్య కూడళ్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్,ఎంపీడీఓ పుష్పలత, తహసీల్దార్ గంగాధర్, పంచాయతీ అధికారి సంతోష్, సర్పంచ్ బాగుబాయి, కార్యదర్శి సత్యనారాయణ, ఆశ వర్కర్ తిరుమల పాల్గొన్నారు.

## నిర్మల్, భైంసా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :**నిర్మల్, భైంసా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఆకస్మికంగా తనీఖీలు నిర్వహించారు. భైంసాలోని ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నిర్మల్ ఎంసిహెచ్‌లను కలెక్టర్ తనిఖీలు చేశారు. ముధోల్ మండలంలోని విటోలి తాండ, బాసర ఖిర్గుల్, ఓని, కౌటా, భైంసా, పట్టణ నర్సరీలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిసరాలను పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి మహిళలతో మాట్లాడుతూ వారంలో ఒకరోజు ఖచ్చితంగా మంచినీటి తొట్టెలను, పశువుల తొట్టెలను, నీటి నిల్వచేసే పాత్రలు శుభ్రం చేసుకుని ఎండకు ఆరబెట్టాలని దానివల్ల మనకు చెడు కలిగించే ఎటువంటి బ్యాక్టీరియా వైరస్‌లు, పరాన్న జీవులు ఉన్న చనిపోతాయని, ప్రతీ ఒక్కరూ మంగళవారం శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. వైద్య సిబ్బందికి ప్రజలు అందుబాటులో ఉంటూ సీజనల్ వ్యాధులు ప్రభలకుండా అప్ర మత్తంగా ఉండాలని అన్నారు. ఆశా వర్కర్లు ప్రతీ ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని కూలర్లు, టైర్లలో చుట్టు పక్కల నీరు నిలువ ఉండ కుండా చూడా లని, వ్యాధులు రాకుండా



అప్ర మత్తంగా ఉండాలని ఆదే శించారు. మలేరియా, డెంగ్యూ మొదలగు జ్వరాలకు కారణమైన దోమలు పెరిగి ఉన్నందున అవి వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఇళ్లు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, కాలువల్లో చెత్త, చెదారం వేయకుండా చూడాలని సూచించారు. అలాగే రోడ్లమీద నీరు నిల్వఉండకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్, ఎంఆర్‌వో, ఎంపిడివో, సర్పంచ్, కార్యదర్శులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్‌ను కలిసిన నిర్మల్ బీఆర్ఎస్ నేతలు

**- రేపు బీఆర్ఎస్‌లో చేరనున్న అప్పాల గణేష్, ఆయన అనుచరులు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ నియోజకవర్గానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. నిర్మల్ మాజీ మున్సిపల్ చైర్మెన్ అప్పాల గణేష్‌తో పాటు ఇతర నేతలు బీజేపీని వీడి గులాభి గూటికి చేరుతున్న నేపథ్యంలో ఈ భేటి జరిగింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపుకు సమిష్టిగా కృషిచేయాలని ఈ సందర్భంగా కేటీఆర్





పిలుపునిచ్చారు. పనిచేసే వారిని బీఆర్ఎస్ పార్టీ గుర్తించి సముచిత స్థానం కల్పిస్తుందని తెలిపారు. నిర్మల్ మున్సిపాలిటీ అభివృద్ధికి తమ తోడ్పాటు ఎప్పుడు ఉంటుందని ఆయన భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, బీఆర్ఎస్ నాయకులు లోక భూమారెడ్డి, గంగ్రత్ ఈశ్వర్, ఎర్రవోతు రాజేంధర్, రాంకిషన్ రెడ్డి, అల్లోల గౌతంరెడ్డి, ధర్మాజి రాజేంధర్, రామేశ్వర్‌రెడ్డి, మారుగొండ రాము, నేరెళ్ల వేణుతోపాటు మాజీ మున్సిపల్ చైర్మెన్ అప్పాల గణేష్, ఆయన అనుచరులు కౌన్సిలర్ కత్తి నరేంధర్, సైండ్ల శ్రీధర్, మాజీ కౌన్సిలర్లు, చందు పట్ల రవి, తోట నర్సయ్య, గోపు గోపి, నేళ్ల అరుణ్ కుమార్, సాకీర్, అలీం, తదితరులు పాల్గొ న్నారు.

**- రేపు గులాబీ గూటికి అప్పాల గణేష్**

నిర్మల్ మాజీ మున్సిపల్ చైర్మెన్ అప్పాల గణేష్, ఆయన అనుచరులు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు. బైల్ బజార్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నుంచి దివ్యాగార్డెన్ వరకు భారీ బైక్‌ర్యాలీ నిర్వహించనున్నారు. అప్పాల గణేష్‌తో పాటు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు, యువకులు, కుల సంఘాల నేతలు, గులాబి కండువా కప్పుకోనున్నారు.



# ముగిసిన జిల్లాస్థాయి పోస్టర్ తయారీ పోటీలు

నిర్మల్, ప్రభాతవార్త :

జూలై 11 ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకుని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం రోజు ఉదయం 11 గంటలకు జిల్లాస్థాయి పోస్టర్ తయారీ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు కూడా అందజేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఎ.రవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రకాల పోటీలలో పాల్గొనాలని, దీనివల్ల పోటీతత్వం పెరుగుతుందని, అన్ని నైపుణ్యాలు అలవడుతాయని, విషయ పరిజ్ఞానం



మెరుగుపడుతుందని తెలిపారు. మండలానికి ముగ్గురు చొప్పున జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో ప్రభుత్వ యాజమాన్య ఉన్నత పాఠశాలల నుంచి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు హాజరు అయ్యారని, వీరి నుంచి ముగ్గురిని విజేతలుగా ఎంపిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇందులో మొదటి బహుమతి 500 రూపాయలు ఆయేషా సిద్ధిఖీ, రెండవ బహుమతి 300 రూపాయలు నిఖత్ ఫాతిమా, మూడవ బహుమతి 200 రూపా యలు వైష్ణవిలు గెలుచుకున్నారని ఆయన తెలిపారు. విజేతలకు బహు మతులను విద్యాశాఖ అధికారి అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో నర్సయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాఫర్, మోహినొద్దిన్, న్యాయనిర్ణేతలు రవీంద్ర, వనజ, మనోహర్ రెడ్డి, శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కడెం ప్రాజెక్టులో పెరుగుతున్న నీటిమట్టం

కడెం, ప్రభాతవార్త :



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కడెం ప్రాజెక్టులోకి వరదప్రవాహం కొనసాగుతుంది. కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు, 7.603 టిఎంసిలు కాగా ప్రస్తుత నీటిమట్టం 680 అడుగులు 3.470 టిఎంసీలలో కొనసాగుతుంది. ఇన్‌ఫ్లోగా ప్రాజెక్టులోకి 1200 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతుందని ప్రాజెక్టు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఇలాగే వర్షపాతం కొనసాగితే ఇన్‌ఫ్లో పెరిగే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

## కార్మికుల సమ్మెకు మద్దతు

నిర్మల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ సుంకెట పోశెట్టి సంఘీభావం తెలుపుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేసి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వీరికి కనీస వేతన చట్టాన్ని అమలు చేసి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దిలావర్‌పూర్ మండల కాంగ్రెస్ నాయకులు రమణరావు, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కడెం, ప్రభాతవార్త :

కడెం మండలంలోని ధర్మాజిపేట్, నచ్చన్ ఎల్లాపూర్, మాసాయిపేట్, ఎలగడప, గ్రామాలను మండల అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోఆవలని, ఇంటి పరిసరాలలో నీరు నిల్వఉండకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఈ సందర్భంగా మన ఊరు మనబడి అంగన్‌వాడీ కేంద్రాలను వారు పరిశీలించారకు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వెంకటేశ్వర్లు, స్పెషల్ ఆఫీసర్, ఎంపివో ఉన్నారు.



నిర్మల్ వార్త

## బీజేపీ రాష్ట్ర పదాధికారుల సమావేశం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



బీజేపీ రాష్ట్ర పదాధికారుల సమావేశం హైదరాబాద్‌లో మంగళ వారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నూతనంగా ఇటీవల బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా నియమించ బడ్డ కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కిషన్‌రెడ్డికి పుష్పగుచ్చం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించడం జరిగిందని, అలాగే జిల్లా, రాష్ట్ర పలు విషయాలపై చర్చించడం జరిగిందని పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావులరాంనాథ్ తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రామారావు పటేల్

కుభీర్, ప్రభాతవార్త :



మండలంలోని చాత గ్రామానికి చెందిన విఠల్ పటేల్ భార్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం రోజు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవార్ రామారావు పటేల్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికిగల కారణాలను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు అనిల్, మాజీ ఎంపిపి జ్యోతి నాగేష్, ప్యాట లక్ష్మణ్, ఎన్నిల నాగేంధర్, బాలాజీ, పెద్దన్న, సాయినాథ్, జావిద్‌ఖాన్, తదితరులు ఉన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకలు

హాజీపూర్, ప్రభాతవార్త

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్‌వో కార్యాలయంలో ర్యాలీ నిర్వహించారు. మంగళవారం మండలంలోని చందనపూర్ గ్రామంలోని జిల్లా దైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలతో ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.సి సుబ్బా రాయుడు జెండా ఊపి ప్రారంభించారు. బిఎంహెచ్‌వో కార్యాల యం నుంచి గ్రామం లోని ప్రధాన వీధుల గుండా ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి నివాదాలు చేశారు. అనంతరం జనభా పెరుగుదలతో కలిగే ఇబ్బందులు కుటుంబ నియంత్రణ తాత్కాలిక శాశ్వత పద్దతులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వైద్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌వో మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. నేటి కుటుంబ ప్రణాళిక రేపటి ప్రగతికి సూచికగా భావించాలన్నారు. జనాభాను నియంత్రహించకపోతే అన్ని అనర్థాలే జరుగుతాయని అన్నారు. జనాభా ప్రాతిపదికన దేశాబివృద్ధి ఆధారపడి ఉంటుందని, జనాభా ఎక్కువ ఉన్న దేశాలలో ప్రగతి కుంటుపడుతుందని అన్నారు. జనాభా నియంత్రణకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యాలయంలో డిప్యూటి డిఎంహెచ్‌వో అధికారులు డాక్టర్ విజయ పూర్ణిమ, నీరజ, అధికారులు అనిత, విశ్వేశ్వర్ రెడ్డి, ప్రశాంతి, అల్లాడి శ్రీనివాస్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి

**-రాంపూర్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం**

జన్నారం, ప్రభాతవార్త

జన్నారం మండలం రాంపూర్ గ్రామానికి చెందిన బుక్యా లక్ష్మణ్‌కు తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. గత మూడు నెలల క్రితం గుండె వ్యాధితో బాధపడుతు గల్ఫ్ నుండి స్వగ్రామం వచ్చిన మండల అధికార ప్రతినిధి, గ్రామ కోశాధికారి అయినా భుక్యా లక్ష్మణ్ చికిత్స కోసం సంస్థ ఆధ్వర్యంలో 24400 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. బూక్యా లక్ష్మణ్ ఓవలస కూలీగా గల్ఫ్ దేశంలో సౌదీ అరేబియాలో కారు డ్రైవర్‌గా పని చేస్తూ చాలి చాలని వేతనంతో జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఇటువంటి సమయంలో ఛాతీలో నొప్పి రావడంతో అక్కడే హాస్పిటల్‌లో దాదాపు రెండు నెలలు ఐసియూలో ఆపరేషన్ చేయించుకుని చికిత్స పొంది బాగు అయ్యారు. అక్కడ



హాస్పిటల్ ఉన్నప్పుడు అన్ని విధాలుగా సహకరించిన యజమానికి వారు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా మెరుగైన వైద్యం కోసం హాస్పిటల్‌కి వెళ్లేందుకు ఆర్థిక ఇబ్బందులు ఉన్న విషయం తెలుసుకుని తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాంపూర్ సంస్థ, సభ్యుల సహకారంతో ఆర్థిక సహాయం చేయడం జరిగిందని వారన్నారు. ఈ సందర్భంగా టిజిడబ్లూడబ్లూసి వ్యవస్థ రాష్ట్ర అధ్యక్షులు కల్లెడ భూమయ్య మాట్లాడుతూ, ఇలాంటి ఎంతోమంది కార్మికులు హాస్పిటల్లో బాధ పడు తూన్నారు. వారిని ప్రభుత్వం ఆదుకో వలసిన అవసరం ఎంతైనా ఉందని, కార్మికులు వేల కోట్ల రూపాయలు గల్ఫ్ నుంచి విదేశి మారకద్రవ్యం ద్వారా ప్రభుత్వానికి చేరుతున్న కార్మి కులకు చేసింది ఐదు పైసలు లేదని గతంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం వెంటనే 5020 కోట్లతో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులను ఆదుకోవాలని లేనియెడల రానున్న ఎన్నికల్లో మా టిజిడబ్లూడబ్లూసి, గల్ఫ్ జేఏసీ ఆధ్వర్యంలో పోటీకి సిద్ధమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజు లింగాల వెంకటేష్, వేముల సత్తయ్య, పందిరి కొమురయ్య, తాళ్ల నర్సయ్య, సంతపూరి దుబ్బయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జనాభా నియంత్రణ పై అవగాహన కరపత్రాల విడుదల

**-20 మంది కుటుంబ నియంత్రణ చేసుకున్న మహిళలకు పారితోషికం**

**-200 మంది రోగులకు పండ్ల పంపీణీ లయన్ బాలాజీ, మధుసూదన్ రెడ్డి**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ మంచిర్యాల ఆధ్వర్యంలో అధ్యక్షులు లయన్ బాలాజి నేతృత్వంలో పట్టణంలోని గోదావరి రోడ్డులో ఉన్న మాతీ శిశు కేంద్రంలో జనాభా నియంత్రణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంటెంట్ డీక్టర్ హరిచంద్ర రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ భీష్మ,ఆర్ఎంవోఎంసిహెచ్, డాక్టర్ వేద వ్యాస్ పాల్గొ న్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం పురస్క రించుకొని ప్రజలకు అవగాహన కల్పించడానికి సీనియర్ లయన్ వి.మధుసూదన్ రెడ్డి సహాకారంతో కరపత్రాలను ముఖ్య అతిథుల చేతి మీద విడుదల చేశారు.



తదుపరి అధ్యక్షులు లయన్ బాలాజి సహకారంతో కుటుంబ నియంత్రణ శత చికిత్సలు చేసుకున్న 20 మంది మహిళలకు బహుమతులను అందజేసి, వివిధ ప్రాంతాల నుండి వైద్యం నిమిత్తము వచ్చిన దాదాపు 200 మందికి పండ్లు, బ్రెడ్ పంపీణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న జనాభా నియంత్రణ గురించి ప్రజలకు వివరిస్తూ ప్రతి ఒక్కరూ కుటుంబ నియంత్రణ పాటించ వలసిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. లయన్స్ క్లబ్ మంచిర్యాల అధ్యక్షులు బాలాజి, కార్యదర్శి వెంక టేశ్వర్లు, కోశాధికారి రామస్వామి, ప్రోగ్రాం చైర్‌పర్సన్ వి.మధుసూదన్ రెడ్డి, జోన్ చైర్‌పర్సన్ దేగ బాబు, సీనియర్ లయన్ మెంబర్స్, ఎం.రామంజ నేయులు, గుండా శ్రీనివాస్, ఇరుకుల ఆనంద్, చందూరి మహేందర్, భాస్కర్ రెడ్డి, బాలమోహన్, దామో దర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపా చట్టాన్ని రద్దు చేయాలి

**-బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్**

బెల్లంపల్లి, ప్రభాతవార్త

భారతకమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఉపా చట్టాన్ని రద్దు చేయాలని వామపక్షలను



కలుపుకుని మంగళవారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం సిపిఐ బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రేగుంట చంద్రశేఖర్ మాట్లాడుతూ కొన్ని అంశాలను తీర్మానం చేయడం జరిగింది. ఉపా చట్టాన్ని రద్దు చేయాలి. 152 మందిపై పెట్టిన నిరాధారమైన కేసుల్ని బేషరతుగా ఎత్తివేయాలి, దేశవ్యాప్తంగా దళితుల ఆదివాసి, మైనార్టీలపై జరుగుతన్న దాడుల్ని జరగకుండా చూడాలి, మోడీ ప్రభుత్వం రైతులకు కార్మికులకు నిరుద్యోగులకు యువతకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చాలి, సవరించిన కార్మిక చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి. యూనిఫామ్ సివిల్ కోర్ట్(యు.సి.సి) ఉపసంహరించుకోవాలి, అసంఘటిత, సంఘటిత కార్మికుల పిఎఫ్‌ను పెన్షన్‌ను ఇవ్వాలి, ఢిల్లీ నడి వీధుల్లో రైతులు చేసిన పోరాటానికి దిగివచ్చిన ఢిల్లీ ప్రభుత్వం అమలు చేస్తానన్న మూడు చట్టాలను అమలు చేయాలి ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ మిట్టపల్లి వెంకటస్వామి, రాష్ట్ర సమితి సభ్యురాలు కామ్రేడ్ బోల్లం పూర్ణిమ, జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చిప్ప నర్సయ్య, తెలంగాణ జన సమితి సభ్యులు గోనెల శ్రీనివాస్, ఆత్రం సంజీవ్, ఎంసిపిఐయు సభ్యులు పసుపులేటి వెంకటేష్, పట్టణ సహాయ కార్యదర్శి బియ్యాల ఉపేందర్, బికెంయు జిల్లా కార్యదర్శ గుండా చంద్ర మాణిక్యం, ఏఐకేఎస్ జిల్ల కార్యదర్శి కొండు బానేష్, బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, తాండూరు మండల కార్యదర్శి సాలిగామ సంతోష్, జిల్లా సమితి సభ్యులు ఆడెపు రాజమౌళి, మేకల రాజేశం, ఎల్తూరి శంకర్, లింగాల అమృత, సీనియర్ నాయకులు రత్నం రాజం, యువజన నాయకులు కొంకుల రాజేష్, నాయకులు దాడి గట్టయ్య, యు.శంకర్, కాయిత రమణ, అనంతగిరి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## 16న గాంధారి మైసమ్మ జాతర

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త

క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని బొక్కల గుట్టలో కొలువైన శ్రీశ్రీశ్రీ గాంధారి మైసమ్మ దేవాలలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల తేదీ 16న జరగబోయే గాంధారి మైసమ్మ జాతర వాల్ పోస్టర్లను మంగళవారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ ఆషాడ మాసంలో ఘనంగా నిర్వహించే అమ్మవారి జాతరకు భక్తులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని దీవెనలు పొందాలని



మంచిర్యాల వార్త

## మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగపరుచుకోవాలి

**-ఎంపీపీ గడ్డం శ్రీనివాస్**

దండేపల్లి, ప్రభాతవార్త



మంచిర్యాలలో ఈ నెల 15న ఎఫ్‌సిఏ ఫంక్షన్‌హాల్‌లో హైకోర్టు న్యాయవాది, తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు అక్కల తిరుపతి వర్మ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగ పరుచుకోవాలని దండేపల్లి ఎంపిపి గడ్డం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో అక్కల తిరుపతి వర్మ, ఎంపీడీవో మల్లేశంతో కలిసి ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ మెగా జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పిస్తున్న తిరుపతి వర్మను అభినందించారు. సుమారు నాలుగు వేల ఉద్యోగాలకు పైగా ఉద్యోగాలు, డెబ్బైకి పైగా కంపెనీల ప్రతినిధులు అందుబాటులో ఉంటారని నిర్వాహకులు తిరుపతి వర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సత్యనారాయణ, ఎపివో దుర్గదాస్, పెరిక సంఘం మండల అధ్యక్షుడు గడ్డం రామ్ చందర్, టిఏ జగన్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు దమ్మ సునీల్, నలిమేల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలి

**-ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు**

**-ఎస్సార్పీ ఓసి పిఓకు వినతి పత్రం అందజేత**

నస్పూర్, ప్రభాతవార్త



శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ఓవర్ బర్డెన్ తొలగింపు పనుల్లో స్థానికులకు ప్రాధాన్యత ఇచ్చి ఉపాధి కల్పించాలని ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పురుషోత్తం రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఓసీపిలో టెండర్ దక్కించుకొని పని చేస్తున్న సీఆర్ఆర్ కంపెనీ స్థానికులకు అవకాశం కల్పించకుండా స్థానికేతరులను తీసుకొచ్చి స్థానికులకు ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తుందని అన్నారు. ఎస్సార్పీ2, 2ఏ గనులను ఓపెన్ కాస్ట్‌గా మార్చినప్పుడు ఉన్న ఎస్వీఈసీ కంపెనీ నుండి సుశి హైటెక్ కంపెనీలలో పని చేసిన వారందరినీ కాదని స్థానికేతరులకు ప్రాధాన్యం ఇవ్వడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సర్వ శ్రీనివాస్, తోట రాజేష్, రాచర్ల రాజేశం, సుంకరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై గ్రామస్థులకు అవగాహన

వేమనపల్లి, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండల కేంద్రమైన గ్రామంలో మంగళవారం నీల్వాయి ఎస్ఐ సుబ్బారావు తన సిబ్బందితో సందర్శించారు. ఈ మధ్య కాలంలో జరుగుతున్న మోసాల పట్ల మొదలైన వాటిపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. డయల్ 100, సైబర్ నేరాలు, పోక్స్ చట్టం, బాల్య వివాహాలు, బాలకార్మికులు ఇతర మొదలైన వాటిపై అవగాహన కల్పించారు.

# కార్మికులందరూ హక్కుల సాధనకై పోరాడాలి

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :

కార్మికులందరూ ఐక్యతతో హక్కుల సాధనకై పోరాడాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం ( టీయూడబ్ల్యూజే (ఐజేయూ)) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ముందు చేపడుతున్న సమ్మెకు మంగళవారం ఆయన జర్నలిస్టులతో కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైయ్యాయని ఆరోపించారు. కరోనా సమయంలో గ్రామ పంచాయతీ కార్మికులు తమ ప్రాణాలు పణంగా పెట్టి సేవలు అందించారని గుర్తు చేశారు. చాలాచాలని వేతనాలతో గ్రామ పంచా యతీ కార్మికులు దుర్భర స్థితిలో జీవితాలు గడుపుతున్నారని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పాలకులు వివక్షత చూపించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్‌గౌడ్, టీయూడబ్ల్యూజే జిల్లా ఆర్గనైజింగ్



సెక్రటరి దేవునూరి రమేష్, జిల్లా నాయకులు సురేస్ చారి, రాందాస్, జిల్లా గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు శంకర్, జిల్లా సహాయ కార్యదర్శి రాజు, సంఘ నాయకులు సమ్మయ్య, దుర్గం ప్రసాద్, శ్రీను, సబీర్, నారాయణ, మహేష్, నాగేష్, కైలాస్, గ్రామ పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## జనాభా అరికట్టడానికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలి

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :

జనాభా పెరుగుదలను దృష్టిలో ఉంచుకొని దాన్ని అరికట్టడానికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామకృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మట్లాడారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ ఏడాది ఒకరు ముద్దు ఇద్దరు వద్దు అనే నినాదంను తీసుకొచ్చారని, దీనిని ప్రతీ ఒక్కరు పాటించాలని పేర్కొన్నారు. అదే విధంగా ఆరోగ్య సిబ్బంది జనాభా విస్ఫోటం, తాత్కాలిక పద్దతులపై ప్రజలకు అవగాహన కల్పించేలా చూడాలని సూచించారు. ప్రపంచంలో 800 కోట్ల జనాభాలో మన




భారతదేశంలోనే 143 కోట్ల మంది ఉన్నారని, ప్రస్తుతం జనాభా లెక్కల ప్రకారం చైనా దేశంను దాటిపోయిందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో జనాభా అరికట్టడానికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ సుధాకర్ నాయక్, ప్రోగ్రాం ఆఫీసర్లు సిద్దార్థ, సునిల్‌రావు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన

కాగజ్‌నగర్ టౌన్ ,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని కీమ్స్ మల్టీస్పెషాలిటి ఆసుపత్రిఒల శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి - చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటి వ్యవస్థాపకులు మరియు బీజేపి కుమ్రం భీం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ కొత్తపల్లి అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షలకు 16 మంది హాజరు కాగా వారిలో 5 మందికి శస్త్ర చికిత్స అవసరమని ఈ సందర్భంగా కంటి పరీక్షలకు వచ్చిన వృద్ధులను అధైర్యపడవద్దని లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్‌లు చేస్తామని అన్నారు. ఈ ఉచిత కంటి శిబిరం ప్రతీ మంగళవారం నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్తమలజిస్ట్ వసీ, గోపి పాల్గొన్నారు.

## దుష్ప్రచారాలను నమ్మకండి

... పాల్వాయి హరీష్‌బాబు

కాగజ్‌నగర్ టౌన్ ,ప్రభాతవార్త :



సిర్పూర్ నియోజకవర్గ బీజేపి నాయకుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ నాపై చేస్తున్న వదంతులను , దుష్ప్రచారాలను గత కొద్ది రోజులుగా నేను పార్టీ మారుతున్నానని కాంగ్రెస్‌లో చేరుతన్నానని చేస్తున్న ఆరోపణలు వాస్తవం కాదని పార్టీ మారే ఆలోచన అవాస్తవమని ఇలాంటి వదంతులను నియోజకవర్గ ప్రజలు నమ్మవద్దని అన్నారు. ఈ దుష్ప్రచారాలు బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న కుట్రపూరితమైన విష ప్రచారాలు అని వీటిని నియోజకవర్గ ప్రజలు నమ్మవద్దని వచ్చే ఎన్నికల్లో బీజేపి పార్టీ విజయ సంకేతం ఎగురవేస్తుందని నియోజకవర్గ అభివృద్ధి కోసం తమ వంతుగా కృషిచేస్తానని అన్నారు.

## యువత ఓటరు నమోదు చేసుకోవాలి

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :

జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా ఓటరు నమోదు నోడల్ అధికారి కాంపెల్లి ఊశన్న సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని చైతన్య, మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన ఓటరు నమోదు కార్యక్రమంలో తహసీల్దార్ రాంమోహన్‌రావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2005 అక్టోబర్ 1న లేదా అంతకు ముందు జన్మించిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. రానున్న పది రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ఓటర్ నమోదు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ప్రజా స్వామ్యంలో ఓటు పాత్ర వెలకట్టలేనిదన్నారు. విద్యార్థులు వెంటనే తమ ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది వెంకటేష్, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :



భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను మంగళవారం కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రజా కార్యాలయంలో భాజపా నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ వీరభద్రచారి, ఓబీసి మోర్చా నాయకులు గోలెం వెంకటేష్, జిల్లా ఉపాధ్యాక్షులు ముత్తు అశోక్‌కుమార్, ఎంపిపి పిరిసింగుల తిరుపతి, నాయకులు మాచర్ల శ్రీనివాస్, రమేష్, రావుల నరేష్, రాజేందర్ జంజోట్ , కొండ తిరుపతి, గద్దం తిరుపతి, గజ్జి ప్రసాద్, అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## కెరమెరి నూతన ఎంపీడీఓగా మహేందర్

కెరమెరి ,ప్రభాతవార్త :

కెరమెరి నూతన ఎంపీడీఓగా మహేందర్ మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎంపీడీఓగా పనిచేసిన సత్యనారాయణ గౌడ్ బదిలీపై జూనూర్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనను శాలువాలతో సన్మానించారు.

## రైతు వేదికల వద్ద జిల్లా వ్యాప్తంగా నిరసనలకు పిలుపు

బెజ్జూర్ ,ప్రభాతవార్త :



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతు వేదికల వద్ద ఈనెల 12,13వ తేదీలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ కొంద్ర జగ్గాగౌడ్ మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అమెరికాలోని తానా సభల్లో రైతు వ్యతిరేక వ్యాఖ్యలు చేసినందున వాటిని ఖండిస్తూ జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇట్టి నిరసనలో రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్లు, గ్రామ అధ్యక్షులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

కెరమెరి ,ప్రభాతవార్త :



కెరమెరి మండలంలోని ధనోరా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసిస్తూ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ ధహనం చేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ రిజ్వాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు మూడు గంటల విద్యుత్ సరిపోతుందని అనడం సరికాదని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కేంద్రే బాలాజీ, రైతులు హాఫీజ్, కేశవ్, మొహమ్మద్, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :



బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్దిక్ కుటుంబాన్ని మంగళవారం సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పరామర్శించారు. ఇటీవల జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్దిక్ సతీమణి స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కాగజ్‌నగర్ మండలం చింతగూడ కోయవాగు గ్రామంలోని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంటా కాగజ్‌నగర్ టౌన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వివి ప్రసాద్, కాగజ్‌నగర్ మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్‌ఖాన్, బీఆర్ఎస్ యువనాయకులు కలీం ఉన్నారు.

ఆదిలాబాద్ వార్త

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**-అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత**



**జైనథ్, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ కార్మికులు మంగళవారం స్థానిక జైనథ్ మండల పరిషత్ కార్యాలయం దీక్ష శిబిరం నుంచి మండలంలోని పలు వీధుల గుండా భజన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం స్థానిక జైనథ్ శ్రీలక్ష్మి నారాయణ స్వామి ఆలయం వరకు కొనసాగి అక్కడ దేవుని వేడుకున్నారు. అనంతరం జీపీ కార్మికులు, కారోబార్లు ర్యాలీగా వచ్చి జైనథ్ బస్టాండ్ సమీపంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా పంచాయతీ కార్మికుల సంఘం జైనథ్ మండల అధ్యక్షులు మల్లేపెల్లి ఆడెలున, మండల కారోబార్ల సంఘం అధ్యక్షుడు సోనుకూస్రే ఆనంద్‌రావు మాట్లాడారు. ఈకార్యక్రమంలో కారోబార్ల మండల అధ్యక్షుడు ఎస్.ఆనంద్‌రావు, ప్రశాంత్, కార్మికులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత బస్‌పాస్ పంపిణీ

**-జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్**




ఇంద్రవెల్లి, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేట్ పాఠశాలకు దీటుగా సర్కార్ బడులను తీర్చిదిద్దిందని జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలకు చెందిన 100 మంది విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన ఆర్టీసీ సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో మర్కగూడ సర్పంచ్ భీంరావు, ఆర్టీసీ సిబ్బంది సాంబ శివరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిలావత్, గోపాల్‌సింగ్, మాజీ ఎంపీటీసీ సత్యానంద్, చైల్డ్ ప్రొటేషన్ ఫోరం జిల్లా సభ్యులు బోస్లే రవికాంత్, మాజీ ఎంపీపీ కనక తుకారాం, జడ్పీఎస్ఎస్ పాఠశాల చైర్మన్ బాపురావు జునెద్, జీవైవిద్య కమిటీ జిల్లా సభ్యులు మర్సుకోల తిరుపతి పాల్గొన్నారు.

## పండరిపూర్ యాత్రలో శ్యామ్ నాయక్



**ఉట్నూర్, ప్రభాతవార్త:** ఉట్నూర్ మండలంలోని సాలేవాడ (కె)లో జరుగుతున్న శ్రీవితల్ రుకుంబాయ్ పండార్‌పూర్ యాత్ర సందర్భంగా ఉమ్మడి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పార్లమెంట్ నాయకుడు అజ్మీరా శ్యామ్ నాయక్ భక్తులతో కలిసి యాత్రలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హర హర మహాదేవ ఆలయంలో నాయకులతో కలిసి లింగానికి అభిషేకం చేశారు. వారి వెంట ఉట్నూర్ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## నా భాగాన్ని నాకు కాకుండా చేస్తున్నారు..



**బోథ్, ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన ఏలేటి రాజారెడ్డి గంగమ్మలకు ఇద్దరు సంతానం కలదని, ఒకరు ఏలేటి గుండయ్య, మరొకరు రాజు అను కుమారులు ఉన్నారు. వీరి ఇరువురి తండ్రి అయిన రాజారెడ్డి తన స్థిరాస్తి రెండు ఎకరాల 8గుంటల వ్యవసాయ భూమి సర్వే నెంబర్ 38/ఉ మేడి శివారం గల ఈ భూమి ఆస్తి పంపకాల విషయం కోర్టు కేసులో నడుస్తున్నట్లు తెలిపారు. ఇది తేలే వరకు సర్వే నెంబర్ గల వ్యవసాయ భూమిపై ఎలాంటి లావాదేవీలు జరుపవద్దని బాధితుడు ఏటేటి రాజు తెలిపారు.

## ఉదారత చాటిన కరోనా జాతి రత్నాలు



**బోథ్, ప్రభాతవార్త:** మండలంలోని పొచ్చెర ఎక్స్‌రోడ్ వద్ద గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రధాన రహదారి రోడ్డు చెడిపోయి గుంతలు గుంతులుగా మారిపోయింది. దీంతో వచ్చి పోయే ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. ఇది గ్రహించిన కరోనా జాతి రత్నాలు బృందం స్థానిక సీఐ అనుమతితో రాత్రి వేళలోలన రోడ్డు మరమ్మతులు చేయించి తమ ఉదారతను మరోసారి చాటుకున్నారు. ఇందులో డాక్టర్ నవీన్ రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, డాక్టర్ విశ్వనాథ్, ఖలీద్, రామకృష్ణ, లక్ష్మణ్ ఉన్నారు.

## ధర్నాను విజయవంతం చేయాలి

**బేల, ప్రభాతవార్త:** టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తెలంగాణలో అమలవుతున్న 24 గంటల ఉచిత విద్యుత్ గురించి రైతులకు వ్యతిరేకంగా మాట్లాడినందుకు నిరసనగా ఆదిలాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు ఎమ్మెల్యే జోగురామన్న ఆదేశానుసారం ఈనెల 12న ఉదయం 10గంటలకు బేల మండల కేంద్రంలో రైతు ధర్నా, రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం ఉంటుందని మండల రైతుబంధు అధ్యక్షులు జక్కుల మధుకర్ తెలిపారు. ఈకార్యక్రమానికి రైతులు, రైతు సంఘాల నాయకులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఫోటోగ్రఫీ అభివృద్ధికి కృషి చేస్తాం



**బోథ్, ప్రభాతవార్త:** మండలంలోని స్థానిక విజ్ఞాన్ పాఠశాలలో మండల స్థాయి ఫోటోగ్రఫీ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అశోక్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. త్వరలో 600 ఫోటోగ్రాఫర్ ఐడీ కార్డ్స్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. భరోసా కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి మార్కంటి మహేష్‌ను నియమించారు. ఇందులో పది రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకోవాలని సభ్యత్వం ఉన్న వారు ప్రమాదని గురైనట్లయితే వెంటనే 10000 ఇస్తామని అలాగే మృతి చెందిన వారికి లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సభ్యత్వం తీసుకున్న వారు అనారోగ్యానికి గురైనట్లయితే వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి హరీష్‌కుమార్, ఉపాధ్యక్షుడు ప్రవీణ్, విశాల్, అధ్యక్షుడు గణేష్, గౌరవాధ్యక్షుడు సదాశివ్, ఫోటోగ్రఫీ బృందం ఉన్నారు.

## మండలంలో జాన్సన్ నాయక్ పర్యటన

**ఉట్నూర్, ప్రభాతవార్త:** మండలంలోని పలు గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజక వర్గ నాయకులు జాన్సన్ నాయక్ పర్యటించారు. మంగళవారం పట్టణంతో పాటు పలు గ్రామాలలో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. ఆదివాసీ, గిరిజన గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు.

## ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

**- జైనథ్ మండల కో ఆర్డినేటర్ అస్మన్న**

**జైనథ్, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన జైనథ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఓపెన్ స్కూల్ కేంద్రంలో పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఓపెన్ స్కూల్ జైనథ్ మండల ఆ కోర్డినేటర్ ఎస్.లస్మన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రక్రియ ఈనెల 10 నుంచి వచ్చే ఆగస్టు 10వ తేదీ వరకు అడ్మిషన్ ప్రక్రియ జరుగుతుందన్నారు. మిగతా వివరాల కోసం ఓపెన్ స్కూల్ జైనథ్ మండల అసిస్టెంట్ కే దేవన్న, 9441995414ను సంప్రదించగలరని మండల కో ఆర్డినేటర్ లస్మన్న తెలిపారు.

## సామూహిక పోచమ్మ తల్లి బోనాల శోభయాత్ర



**ఉట్నూర్, ప్రభాతవార్త:** ఉట్నూర్ పట్టణంలోని సామూహిక పోచమ్మ బోనాలు, శోభాయాత్ర నిర్వహించగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకురాలు జాదవ్ సుమన్‌బాయి పాల్గొన్నారు. వినాయకచౌక్‌లోని సార్వజనిక్ హనుమాన్ మందిరం నుంచి పోచమ్మ మందిరం, నల్ల పోచమ్మ మందిరం వరకు జాదవ్ సుమన్‌బాయ్ బోనమెత్తకొని శోభాయాత్రలో పాల్గొన్నారు. శోభాయాత్ర కొనసాగగా ఆమె మహిళలతో కలిసి శోభాయాత్రలోపాల్గొన్నారు.

## కుట్టు మిషన్ పంపిణీ



**జైనథ్, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో చర్చ్ ప్రాంగణంలో అవుట్ రీచ్ మ్యాప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కుట్టుమిషన్ శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. శిక్షణ ద్వారా నేర్చుకోవడం వల్ల ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని, మహిళలను నిపుణులుగా తీర్చిదిద్దడంతో పాటు వారి ఆదాయం పెంచుకోవాలని అవుట్ రీచ్ మ్యాప్ స్వచ్ఛంద సంస్థ పెద్దలు డైరెక్టర్ పౌలువిగ్, సెక్రటరీ కేర్లేస్ విగ్ మాట్లాడడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆర్గనైజర్ ఆంధ్రయ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతి

**హాజీపూర్, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా హాజీపూర్‌లో గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హాజీపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం కూడా కొనసాగింది. ఇందులో భాగంగా పంచాయతీ కార్మికులు సమ్మె శిబిరం నుంచి హాజీపూర్ మండల కేంద్రం వరకు డప్పుచప్పుళ్ళతో గ్రామ పంచాయతీ సిబ్బందినందరిని పర్మినెంట్ చేయాలని జిఓ నెంబర్ 21ని సవరించాలని,పలు డిమాండ్లతో కూడన వినతి పత్రాన్ని అంబెద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ గ్రామల్లో పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేంత వరకు ఉద్యమం ఆపేదిలేదని అన్నారు. గ్రామ



పంచాయతీ కార్మికులను ప్రభుత్వం పర్మినెంట్ చేసి కనీస వేతనం 19,500 రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంచీయతీ విధులు నిర్వర్తించే ప్రతి ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థిని పార్టీ ప్రకటించలేదు

**-ఏమాజి నియోజకవర్గ ఇంచార్జి కాదు**
**-ఏడు మండలాల బిజేపి పార్టీ అధ్యక్షుల స్పష్టికరణ**

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**

బెల్లంపల్లి అసెంబ్లి నియోజకవర్గ బిజేపి పార్టీ అభ్యర్థిని నియోజకవర్గ ఇంచార్జి అని చెప్పుకుంటున్న కొయ్యల ఏమాజి అటు ఇంచార్జి కాదు అభ్యర్థి కాదని బిజేపి 7 మండలాల పార్టీ అధ్యక్షులు ఒక మండల ప్రధాన కార్యదర్శులు స్పష్టం చేశారు. మంగళవారం రోజున బెల్లంపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజేపి బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు కోడి రమేష్, మండల అధ్యక్షుడు గజెల్లి రాజ్‌కుమార్, భీమిని మండల అధ్యక్షుడు కొంక సత్యనారాయణ, వేమనపల్లి మండల అధ్యక్షుడు బైసమల్లేష్, కన్నెపల్లి మండల అధ్యక్షుడు భేర రామన్న, నెన్నెల మండల అధ్యక్షుడు టాకూర్ శైలేందర్ సింగ్, కాసిపేట మండల ప్రధాన కార్యదర్శి సూరం సంపత్, తాండూర్ మండల అధ్యక్షుడు రామగౌని మహేందర్ గౌడ్‌లు మాట్లాడారు. పార్టీని నమ్ముకుని సిద్దాంతంతో తామంతా పార్టీ అభివృద్ధి కొరకు పనిచేస్తున్నామని వారు పేర్కొన్నారు. కానీ కొందరు సీనియర్ నాయకులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ కేంద్ర మంత్రి తమ ప్రాంతంలో పర్యటిస్తూ తమకు సమాచారం ఇవ్వడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తమకు తెలియకుండానే తమ ప్రాంతానికి వచ్చి వ్యక్తిగత కార్యకలాపాలు నిర్వహిస్తు తనను




కించపరుస్తున్నారని వారు ఆరోపించారు. కొయ్యాల ఏమాజి బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాత్రమేనని వారు వివరించారు. ఇంచార్జీ కాదు, బెల్లంపల్లి నియోజకవర్గ బిజేపి అభ్యర్థి కాదని ఈ విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. బిజేపి అసెంబ్లి నియోజకవర్గ అభ్యర్థిని అదిష్టానం ప్రకటిస్తుందని ఆ సమంయలో పార్టీ ఎంరికి టికెట్ ఇచ్చినా కలిసి పని చేసి బిజేపి పార్టీ గెలుపు అభ్యర్థి గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు.

# కార్మికులపై పని భారం

**హాజీపూర్, ప్రభాతవార్త**

హాజీపూర్ గ్రామంలో పంచాయతీ కార్మికులు తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని చేపట్టిన సమ్మెకు మంగళవారం కూడా కొనసాగింది. హాజీపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిర్వహిస్తున్న సమ్మెలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కెవి ప్రతాప్ పాల్గొని మద్దతు



తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ బలవంతంగా అమలు చేస్తున్న మల్టీపర్పస్ విధానంలో గ్రామ పంచాయతీ కార్మికులతో గొడ్డు చాకిరి చేయిస్తున్నారని ధ్వజమెత్తారు. పంచాయతీ కార్మికులతో సిబ్బంది అవసరం ఉంటే అందులో ఇద్దరికి రూ.8,500 చొప్పున నెల వేతనం చెల్లిస్తూ దానినే నలుగురు పంచుకోవాలని సూచించడం అన్యాయమన్నారు. ఇప్పటికయినా ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వోడ్నాల శ్రీనివాస్, వంగాల దయానంద్, నల్ల రవి, గడ్డం సతీష్ యదావ్, జైపాల్ రెడ్డి, కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ జాగృతి ఆధ్వర్యంలో ఆది జాంబవ మహారాజ్ జయంతి



**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త**

మంగళవారం రోజు మంచిర్యాల జిల్లా ఐబి చౌరస్తాలో అంబేద్కర్ ప్రతి దగ్గర మాదిగ జాగృతి నాయకులు జాంబవ మహారాజ్ జయంతి సందరర్భంగా నవధాన్యాలతో, పూలతో జాంబవ చక్రవర్తి చిత్రపటాన్ని అభిషేకించడం జరిగింది. ఆయన గురించి మాట్లాడుతూ హరప్పా, మొహంజోదారా వంటి చారిత్రక ఆధారాలను నిర్మించిన మహాజ్ఞాని ప్రపంచానికే నాగరికత నేర్పిన ఆది దేవుడు దేవదేవుడు స్వయంబుడు, ఈ బూమండల మీద స్వేచ్ఛ సమానత్వ సోదర భావం విలువలతో, కులమత వర్గ రహిత సమాజాన్ని నిర్మించిన ఈ విశ్వంలోనే మొట్టమొదటి మహారాజు, మహాఆదిగ(మాదిగ)కులానికి చెందిన జంబూద్విప(భారతదేశ) రాజ్య సృష్టికర్త, పాలకుడు మహానీయుడు పూజ్యులు జాంబవ మహారాజ్ జన్మదినాన్ని ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి అధికారికంగా ఆది జాంబవ జయంతిని జరపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జాగృతి జిల్లా నాయకులు నందిపాటి రాజు, జంగపెల్లి రామస్వామి, రేగుంట రాకేష్ మహారజ్, గోడిసేల సురేందర్ మహారజ్, ధర్మసమాజ్ పార్టీ నాయకులు తాళ్లపెల్లి చంద్రశేఖర్ నేతకాని, మేడి రాజు పాల్గొన్నారు.

# గ్రీన్‌వుడ్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

**-ఐక్య విద్యార్థి సంఘం**

**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త**

మంచిర్యాలలో సీబీఎస్ఈ పేరు చెప్పి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తు తల్లిదండ్రులను మోసం చేస్తున్న గ్రీన్‌వుడన పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి ఐక్య విద్యార్థి సంఘ నాయకులు గ్రీన్‌వుడ్ పాఠశాల ఎదుట కరపత్రాలు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్ టివియువి రాష్ట్ర కార్యదర్శి బచ్చలి ప్రవీణ్ కుమార్ విద్యార్థి జనసమితి జిల్లా అధ్యక్షుడు సల్మాన్ ఖాన్, బిసివిఎస్ జిల్లా అధ్యక్షుడు రేగుంట క్రాంతి కుమార్, టివిఎస్ జిల్లా అధ్యక్షుడు జాగిరి రాజేష్, టీబిఎస్ఎఫ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ కుమార్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు, వివిధ విద్యార్థి సంఘాలు తదితరులు పాల్గొన్నారు.




# గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు



**మొదటి పేజీ తరువాయి**

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త :**

జిల్లాలోని గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ కొరకు అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమవేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశంతో కలిసి జిల్లా అధికారులు, హైదరాబాద్ నుండి వచ్చిన ఐటిసి అధికారులతో గ్రామ పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ పనులను పూర్తి స్థాయిలో చేపట్టి చెత్త రహిత గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషిచేయాలని తెలిపారు. తడిచెత్త, పొడి చెత్తలను వేరు వేరుగా సేకరించి డంపింగ్ యార్డులకు తరలించే విధంగా దృష్టి సారించాలని , ఇందుకు అవసరమైన వాహనాలను వినియోగించాలని అధికారులకు సూచించారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, స్వయం సమాయ సంఘాల సభ్యులు వారి పరిధిలోని గ్రామాలలో ప్రతీ ఇంటికి వెళ్లి పారిశుధ్య నిర్వహణ, తడిచెత్త, పొడి చెత్తలను నిల్వ చేసే విధానం పరిసర ప్రాంతాలలో పాటించే పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పట్టణాలు, గ్రామాలలో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి వాటిలో ఉపయోగపడే చెత్తను వేరు చేసి సెగ్రిగేషన్ షెడ్‌కు తరలించి కంపోస్టు ఎరువు తయారు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని , ఇందు కొరకు సెగ్రిగేషన్ షెడ్‌లను నిర్మించి ఉపయోగంలోకి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమాలపై ఐటిసి అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని , అవసమైతే సీఎస్ఆర్ నిధులను వినియోగంచుకునే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని ఈ మేరకు ఐటిసి సంస్థ వారితో ఒప్పందం కుదుర్చుకునేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, ఐటిసి ఛీప్ మేనేజర్ ఉమాకాంత్ సభ్యులు సురేష్, సంజిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిత్యాన్నదానం మహా అద్భుతం

**రాష్ట ఐటిసి బృందం సభ్యులు**



**కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :**

సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కాగజ్‌నగర్ పట్టణంలో నిత్యాన్నదానం నిర్వహించడం ఎంతో గొప్ప విషమని, నిత్యాన్నదానం మహా గొప్పదని రాష్ట్ర ఐటిసి బృందం సభ్యులు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రానికి వచ్చిన బృందం సభ్యులు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదవేరావుతో కలిసి కాగజ్‌నగర్‌లోని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నిర్వహిస్తున్న నిత్యాన్నదాన సత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రజా ప్రతినిధిగా ఉంటూ నిత్యాన్నదాన సత్రాన్ని ఏర్పాటు చేసిన ప్రజలకు ఒక్కపూట అన్నం పెట్టడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీసి మేనేజర్ ఉమాకాంత్, ఐటిసి హెడ్, కార్పొరేట్ రిలేషన్స్ అర్చన, బృందం సభ్యులు ఉన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం బంద్‌ను జయప్రదం చేయండి

## -లెఫ్ట్ స్టూడెంట్స్ యూనియన్స్ పిలుపు

బెల్లంపల్లి, ప్రభాతవార్త

బెల్లంపల్లి పట్టణంలో మంగళవారం రోజున ఎస్.ఎఫ్.ఐ కార్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘాల సమావేశంలో రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఈ నెల 12 న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, ఇంటర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు ఈ బంద్‌లో విద్యార్థులు, విద్యాలయాల యాజమాన్యాలు పాల్గొని జయప్రదం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, ఏఐఎస్‌బి జిల్లా కార్యదర్శి అల్లి సాగర్, పి.డి.ఎస్‌యు జిల్లా అధ్యక్షులు రెడ్డి చరణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దాగం శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పొరేటన, ప్రవైట్ ఫీజులు దందా కొనసాగుతున్న ఇప్పటికి ప్రభుత్వం వాటి నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని, మంత్రులు ఉపసంఘం, తిరుపతి రావు కమిటీ రిపోర్ట్ బహిర్గతం చేయకపోవడం చూస్తే ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవమరిస్తున్నట్లుగా ఉందని, విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా యూనిఫామ్ ఇవ్వలేదని



కొన్ని టైటిల్స్ పాఠ్యపుస్తకాలు పంపలేదని, చదువులు చెప్పే టీచర్లు లేరని, పారిశుద్ధ్య కార్మికులు లేరని, అనేక సమస్యలతో విద్యా సంవత్సరం ప్రారంభమైన నిర్దిష్టమైన చర్యలు ప్రభుత్వం తీసకోవడం లేదని, త్రాగునీరు, మధ్యాహ్న భోజనం బిల్లుల పెండింగ్, మూత్రశాలలు, సరైన మౌళిక సదుపాయాలు లేక ప్రభుత్వ విద్యారంగ గోల్లుమంటుందని, మన ఊరు-మన బడి, మన బస్తీ-మన బడి నిధులు గుత్తేదారులు తూతూమంత్రంగా మాత్రమే పనులు జరిగాయి కానీ ఎక్కడ సరిగ్గా పాఠశాలలకు ఉపయోగ పడింది లేదని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం హామీ అందని ద్రాక్షగా మారిందని, ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇంకా అందలేదని, లెక్చరర్స్ లేరని, ఎక్కడ సమస్యలే అక్కడే ఉన్నాయని, రాష్ట్రంలో గత నాలుగేళ్ల నుండి ఫీజు రీయంబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్స్ 5,177 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని కనీసం విడుదల చేయడం లేదని గురుకులాలు, కేజీబివిలు, ఇంటర్ కళాశాలలుగా అఫ్ గ్రేడ్ చేసిన కేజీబివిలు భవనాలు లేక అరకోర సౌకరానయలతో అద్దె భవనాల్లో నడుస్తున్నాయని వాటికి నిధులు లేవని, లెక్చరర్స్, టీచర్స్ లేరని నాణ్యమైన భోజనం లేక ఫడ్ ఫాయిజానన్స అవుతున్న ఘటనలు కోకొల్లలుగా ఉన్నాయని, రాష్ట్రంలో భారీ సంఖ్యలో టీచర్స్, లెక్చరర్స్ ఖాళీలు ఉన్నాయని వాటిని భర్తీ చేయడం లేదని, ఒక్క డిఎస్సీ ఇప్పటి వరకు వేయలేదని అందుకే ఈ సమస్యలను పరిష్కారం చేయాలని రాష్ట్ర వ్యాపతనంగా విద్యార్థులను కదిలించి బంద్ నిర్వహిస్తున్నామని ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. జిల్లాలో బంద్ విజయవంతం చేయాలని విద్యార్థి లోకానికి వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపు నిస్తున్నాయి. ఈ పోస్టర్ కార్యక్రమంలో ఎఐఎఫ్డీఎస్ జిల్ల నాయకులు రాజశేఖర్, వంశీ, వెంకటేష్, ఎఐఎస్‌బి జిల్లా నాయకులు రాజు, రవి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సాయిగణేష్, సంజయ్, రాజు, పిడిఎస్‌యు జిల్లా నాయకులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సమస్యలను పరిష్కరించే దిశగా కృషి

## -మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



జర్నలిస్టు సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ చైర్మన్‌ను కలిసి సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ జహీర్ రంజానికి తమ సమస్యలను వివరించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ మాట్లాడారు. పలు సమస్యలను ప్రస్తావిస్తూ ఉర్దూ జర్నలిస్టులు అందించిన వినతిని ఎమ్మెల్యే జోగురామన్న దృష్టికి తీసుకెళ్తామన్నారు. పాత్రికేయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పూర్తి స్తాయిలో పరిష్కరించేందుకు తమ వంతుగా కృషి చేస్తామని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు షాహిద్ అహ్మద్ తవక్కల్, గౌరవ అధ్యక్షులు మెహబూబ్‌ఖాన్, గౌరవాధ్యక్షులు హామీదుల్లా అన్వర్, ప్రధాన కార్యదర్శి ఖిజర్ అహ్మద్ యాపై, సంస్థ కార్యదర్శి అమీమ్ షరీఫ్, కోశాధికారి అస్మత్ అలీ, క్రియాశీల సభ్యుడు ముహమ్మద్ షఫీ, ప్రెసిడెంట్ ముహమ్మద్ అసిపుద్దీన్ పాల్గొన్నారు.

# గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు

## -ఐటీడీఏ పీఓ చాహత్ బాజ్ పాయ్

ఉట్నూర్, ప్రభాతవార్త:



గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజన ప్రజల సమస్యల అర్జీల దరఖాస్తులను ఆమె స్వీకరించారు. కెరమెరి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన కోట్నాక్ విజయ్ తనకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని, గుడిహత్నూర్ మండల న్యూ సోమార్‌పేట్ గ్రామస్తులు తమ గ్రామానికి రోడ్డును మంజూరు చేయాలని, దస్తురాబాద్ మండల మున్యమ్ గ్రామానికి చెందిన భుక్యా వంశీ తనకు స్వయం ఉపాధికి ఆర్థిక సాయం మంజూరు చేయాలని కోరారు. సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈప్రజావాణిలో శిక్షణ సహాయ కలెక్టర్ పి. శ్రీజ, డీడీ దిలీప్‌కుమార్, ఏపీఓ కనక భీంరావు, ఏడీఎం హెచ్ఓ కుమ్రబాలు, ఏఓ రాంబాబు, ఏపీఓ పీవీటీజీ ఆత్రం భాస్కర్, పీహెచ్ఓ సందీప్, జేడీఎం నాగభూషణం, ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్, డీపీఓ ప్రవీణ్ పాల్గొన్నారు.

# తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సంక్షిప్త సమాచారం పుస్తకావిష్కరణ

## -జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 9సంవత్సరాలు పూర్తి చేసుకొని 10వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సంర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నుండి 22 వరకు 21 రోజుల పాటు తలపెట్టిన తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయడంలో జిల్లా అధికార యంత్రాంగం చేసిన కృషి అభినందనీయమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై జిల్లా పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన మంచిర్యాల జిల్ల తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సంక్షిప్త సమాచారం పుస్తకాన్ని జిల్లా అదనపు కలెక్టర్లు డి. మధుసూదన్ నాయక్, బి.రాహూల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలలో జరిగిన ప్రతి అంశాన్ని వివరిస్తూ పుస్తకాన్ని రూపొందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి వై.సంపత్ కుమార్ సంబంధిత జిల్లా అధికారులు, పాల్గొన్నారు.



# చదువుతోనే మంచి భవిష్యత్

## -రిటైర్డ్ కలెక్టర్ శర్మన్‌నాయక్

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



చదువుతూనే మంచి భవిష్యత్ ఉంటుందని రిటైర్డ్ కలెక్టర్ శర్మన్ నాయక్ అన్నారు. నేటి తరం బాగా చదువుకుంటేనే భవిష్యత్తు తరాలు బాగుంటాయని తెలియజేశారు. మంగళవారం హర్కాపూర్ తండా, భీంజితండా గ్రామాల్లో పర్యటించారు. ఈసందర్భంగా గ్రామస్తులతో మమేకమై అక్కడి సాధకబాధకాలు తెలుసుకున్నారు. మీ అందరికి అండగా ఉండేందుకు ఇక్కడకు వచ్చానని, ఎలాంటి ఇబ్బందులున్నా తనకు సమాచారమిస్తే చాలని గుర్తు చేశారు. చదువుతో పాటు క్రీడల పట్ల యువకులు ఉత్సాహంగా ఉండాలని, ఆటలు ఆరోగ్యానికి మంచివని శర్మన్ నాయక్ సూచించారు. గోండుగూడెం ప్రజల కోసం ఉట్నూర్ ఐటీడీఏ పీఓ దగ్గరకు వెళ్లి వినతి పత్రం ఇచ్చిన విషయాన్ని శర్మన్ నాయక్ అక్కడి వారికి తెలియజేశారు. ఈకార్యక్రమంలో అచ్చు నాయక్, చౌహాన్ లాలు, ప్రకాష్, లింబాజీ, యువకులు పాల్గొన్నారు.

# రైతులపై కక్ష సాధిస్తున్న కాంగ్రెస్

## -డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



రైతులకు మూడుగంటల విద్యుత్ ఇస్తే సరిపోతుందన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో చంద్రబాబు వ్యవసాయం దండగ అన్న వ్యాఖ్యలను గుర్తు చేసిన ఆయన చంద్రబాబు బాటలో నడుస్తున్న రేవంత్‌రెరెడ్డి సైతంఅదే విధానాలను అనుసరిస్తున్నారన్నారు. రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం పెద్ద ఎత్తున ధర్నాలు చేపట్టనున్నామని, నిరసనలో రైతులు భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లా రైతు సమన్వయ అధ్యక్షుడు రోకండ్ల రమేశ్, మాజీ మార్కెట్ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, గంగారెడ్డి, పోతారెడ్డి, జంగిలి ప్రశాంత్ పాల్గొన్నారు.

# పెద్దనపల్లి పాఠశాల ప్రాంగణంలో ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవం

## -ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి, ప్రభాతవార్త

బెల్లంపల్లి పట్టణంలోని పెద్దనపల్లి పాఠశాల ప్రాంగణంలో ఓపెన్ జిమ్‌ని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చేర్‌పర్సన్ జక్కుల శ్వేత శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు కొక్కెర చంద్రశేఖర్, గెల్లి రాజలింగు, గడ్డం అశోక్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు గడ్డం భీమ్ గౌడ్, నూనేటి సత్యనారాయణ, తడక రవి, సముద్రాల మురళి, జిలకర వాసు, ఎలిగేటి శ్రీనివాస్, కుంభాల రాజేష్, చుంచుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

## -డీ.ఎం.అండ్.హెచ్.ఓ డాక్టర్ జి.సి.సుబ్బారాయుడు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త



మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి.సి సుబ్బారాయుడు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగింది. జనాభా విస్ఫోటనాన్ని, అత్యధికంగా పెరిగిపోతున్న జనాభాను ఏ విధంగా నియంత్రిచాలో వివరించారు. 11 జూలై 2023 ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని అన్ని గ్రామాలు, అవసలు, పట్టణాలలో జనాభా పెరుగుదల పై ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడా కార్యకర్తలు, అర్హులైన దంపతులకు కుటుంబ నియంత్రణ, సంక్షేమ పద్ధతులపై అవగాహన, ఆలోచన కల్పించేందుకు కృషి జరుగుతున్నది. ముఖ్యంగా వివాహ వయస్సు, బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం కుటుంబ నియంత్రణలో మగవారి భాగస్వామ్యం గురించి అవగాహన కల్పించబడుచున్నదని తెలిపారు. ఎన్ని ప్రణాళికలు చేసినా జనాభా విస్ఫోటనం వలన అనేక ఆర్థిక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొవలసి ఉంటుంది. కావున ప్రజలందరికి అవగాహన కార్యక్రమాల ద్వాఆరి చైతన్యపరచి జనాభా స్థికిరకరణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలలో జనాభా పెరుగుదల రేటు చాలా తగ్గిపోయి, దాదాపు నిలకడగా స్థిరంగా ఉన్నది దీనికి తోడు సగటు ఆయుప్రమాణము ఘననీయంగా పెరగడంతో ప్రపంచ వ్యాప్తంగా వృద్ధుల జనాభా ఆయా దేశాలకు శాపంగా మారింది. 19900లో సగటు ఆయుర్ధాయం 64.06 సంవత్సరములుగా ఉండగా ప్రస్తుతం అది 72.6 సంవత్సరములకు పెరిగినది. అది 2050 నాటికి 77.1 సంవత్సరాములకు చేరవచ్చని అంచనా

**-ప్రపంచ దేశాలు మన దేశం వైపు దృష్టి సారించాయి...**

ప్రస్తుతము మన దేశ జనాభా 140 కోట్లు ప్రపంచ జనాభాలో 17.85 శాతంతో, ప్రస్తుతము మన దేశ జనాభా పెరుగుదల రేటు 0.99గా ఉన్నది. మన దేశంలో ఒక చదరపు కిలోమీటరు పరిధిలో 464 మంది నివసిస్తున్నారు. ప్రస్తుతము మన దేశంలో 59 శాతం మంది ప్రజలు ఉత్పాదక శక్తి గల యువత ఉన్నది ఇది ప్రపంచంలో మరే దేశంలో లేని మానవ వనరు. అందుకే ప్రపంచం మొత్తం పనిశక్తి, మేధాశక్తి ఉత్పాదకత శక్తి గల మన దేశం వైపు దృష్టి సారించింది. 1955లో మన దేశంలో అధిక పునరుత్పత్తి రేటు5.09గా ఉన్నది, అది ప్రస్తుతము 2.02గా నమోదైనది, ప్రస్తుతం జనాభా పెరుగుదల తగ్గుచున్నది. మరింత తగ్గించవలసిన అవసరం ఉన్నది.

-జనాభా పెరుగుదలకు ప్రధాన కారణాలు....

ముఖ్యంగా నిరక్షరాస్యత బాల్యవివాహాలు, పెళ్లి జరిగిన వెంటనే పిల్లలు కనడం, కానుపుకు మధ్య ఎడం లేకపోవడం, మగపిల్లలకోసం ఎదురుచూడడం కుల, మత విశ్వాసాల కారణంగా జనాభా పెరుగుదలకు కారణభుతాలవుతున్నాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటి డి.ఎం.అండ్.హెచ్.వో విజయ నిర్మల, డిప్యూటీ డి.ఎం.అండ్.హెచ్.వో డాక్టర్ విజయ పూర్ణిమ, డిప్యూటి డిఎంహెచ్‌వో, డాక్టర్ అనిత, ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ నీరజ, ప్రోగ్రాం అధికారి విశ్వేశ్వర రెడ్డి, సూపరింటెండెంట్ ప్రశాంతి, డిపిఓ బుక్కా వెంకటేశ్వర్ డిఇఎంఓ అల్లాడి శ్రీనివాస్, నామ్‌దేవ్, రత్నమాల, ఆశాలు, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గొర్రె కురుమల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

## - ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి

సారంగాపూర్, ప్రభాతవార్త :



గొర్రె కురుమల అభివృద్ధి లక్ష్యంగా గొర్రెల పంపిణీ పథకాన్ని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని ఎంపిపి మహిపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఏఎంసి చైర్మెన్ ఆశ్రిత శ్రీనివాస్‌రెడ్డి, సొసైటి చైర్మెన్ మాణిక్ రెడ్డి, అడెల్లి చైర్మెన్ చందుతో కలిసి సారంగాపూర్ మండలంలోని బోరిగాం గ్రామంలో రెండో విడత మంజూరైన 12 యూనిట్లను లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజారెడ్డి, మాజీ ఏఎంసి చైర్మెన్‌లు రవీంధర్‌రెడ్డి, రాజ్ మహమ్మద్, వైస్ చైర్మెన్ రామ్‌రెడ్డి, ఎంపిటిసి సురేఖ గణేష్, పశువైద్యాధికరులు శంకర్, ముక్తార్, గొల్ల కుర్మెలు పాల్గొన్నారు.

# మహార్‌ల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని వినతి

కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :

మహార్ సమస్యల పరిష్కారం చేసే విధంగా కృషిచేయాలని కోరుతూ బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు తెలంగాణ మహార్ సంగం రాష్ట్ర అధ్యక్షులు జాడి దీపక్, దుర్గం యశ్వంత్, డోంగ్రి కార్తిక్, రాంటెంకి శ్రీను, దుప్త రమేష్‌లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా రాష్ట్ర అధ్యక్షుడు జాడి దీపక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొత్తం మహార్ సోదరులు మంచిర్యాల జిల్లాలో నేతకానిలుగా, ఆదిలాబాద్‌లో మహార్‌లుగా , కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మహార్‌లను మాలలుగా , కొన్ని ప్రాంతాల్లో ఇన్కర్ మహార్‌లుగా వేరు వేరు పేర్లతో కుల ధ్రువీకరణ పత్రాలు ఇస్తున్నారని అన్నారు. మహార్‌లను గుర్తించి అందరికి ఒకే కుల ధ్రువపత్రాలు ఇచ్చేలా కృషిచేడంతో మహార్‌ల పలు సమస్యలు పరిష్కరించేందు కృషిచేయాలని వినతిపత్రంలో కోరినట్లు ఆయన తెలిపారు.

# మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మద్దెల తిరుమల నియామకం

బెల్లంపల్లి, ప్రభాతవార్త



తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన మద్దెల తరుమలను రాష్ట్ర అధ్యక్షులు మంత్రి నర్సింహయ్య నియమించారు. ఈ మేరకు ఆమెకు నియామక పత్రం హైదరాబాద్‌లో అందజేశారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసిలో కూడా రాష్ట్ర వైస్ చైర్మన్‌గా మద్దెల తిరులమను నియమిస్తూ జేఏసి రాష్ట్ర చైర్మన్ చెరుకు రాంచందర్, రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ మంత్రి నర్సింహయ్య, నియామక పత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మాలల సమస్యల మీద పనిచేస్తూ వారిని ఏకం చేసి పోరాటం చేయాలని సూచించారు.

# ప్రతీ ఒక్కరు కూరగాయలు పండించాలి

## ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి

సారంగాపూర్, ప్రభాతవార్త :

సారంగాపూర్ మండలం ప్యారమూర్ గ్రామంలోని పాఠశాల ఆవరణలో కిచెన్‌గార్డెన్‌లో కూరగాయల విత్తనాలు పెట్టడం జరిగింది. ఇందులో పాలకూర, మెంతి, వంకాయ వంటి ఆకుకూరలు విత్తనాలు పెట్టడం జరిగింది. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఇంటి ఆవరణలో పెట్టుకునే పండ్ల మొక్కలు, పూల మొక్కలు 6 చొప్పున పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మెన్ ఆశ్రిత శ్రీనివాస్‌రెడ్డి, సర్పంఛ్, ఎంపిటిసి, ఉప సర్పంచ్, టిఎ, పంచాయతీ కార్యదర్శి, ఎఫ్ఎ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రైల్వే జియం కు వినతి పత్రం సమర్పించిన తెలుగు దేశం పార్టీ నాయకులు

మందమర్రి, ప్రభాతవార్త



పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షులు బి.సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లో ఉన్న రైల్వే నలయంలో దక్షిణ మధ్య రైల్వే జియం కలిసి మందమర్రి రైల్వే స్టేషన్‌లో పలు రైళ్లు ఆపాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ విషయంపై రైల్వే జియం స్పందిస్తూ త్వరలోనే యధావిధిగా మందమర్రి పట్టణంలో రైలు ఆపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షులు బి.సంజయ్ కుమార్, టిడిపి రాష్ట్ర నాయకులు వాసాల సంపత్, మందమర్రి పట్టణ ఇంచార్జి ముల్కల లక్ష్మీరాజం, మందమర్రి పట్టణ జనరల్ సెక్రటరీ కారం రాజు, యువ నాయకులు చోటు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న అధికారికి ఘనంగా సన్మానం

మందమర్రి, ప్రభాతవార్త



బదిలీపై వెళ్తున్న అధికారిని ఘనంగా సన్మానించిన అధికారులు,. ఉద్యోగులు, మందమర్రి ఏరియా కేకే 1 నుండి ఆర్జి 2 ఏరియాకు బదిలీ పై వెళ్తున్న కేకే వన్ సర్వే ఆఫీసర్ ఎం.తిరుపతి మైన్ మేనేజర్ చీకటి రమేష్, మైనింగ్ స్టాఫ్ రాజిరెడ్డి గిరీష్, రమేష్,పిఏ ప్రకాసన, సర్వే స్టాఫ్ సకినాల ఓదేలు, తోట శ్రీనివాస్, ఆవుల రాజన్న, కొప్పిశెట్టి శ్రీను, జూల పోశం, మొదలైన వారు అధికారిని శాలువాతో సన్మానించి అతని సేవలను కోనియాడారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కడెం, ప్రభాతవార్త :

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సురేష్ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాధా కోరారు. మంగళవారం మధ్యాహ్నం నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయం వద్ద చేపట్టిన నిరవధిక సమ్మెలో వారు పాల్గొని మాట్లాడారు. మధ్యాహ్న బోజన కార్మికులు కనీస వేతనాలను పొందకుండా సామాజిక బాధ్యతతో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద పిల్లల కొరకు నిరంతరం ఎంతో ఒర్పుతో తక్కువ పారితోషకంతఓ పనిచేస్తున్న మహిళ ఏజెన్సీల పట్ల తెలంగాణ ప్రభుత్వం అంటి ముట్టన్నట్లుగా వ్యవహరించడం సరికాదని విమర్శించారు. సీఎం కేసీఆర్ స్వయంగా ప్రకటించిన 3 వేల రూపాయలు కూడా అందని పరిస్థితి ఉందన్నారు. నెలనెలా బిల్లులు రాక అప్పులుచేసి పాఠశాలలో పిల్లలకు భోజనాలు పెడుతున్నామన్నారు. వెంటనే మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యరకమంలో మండల మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

